31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం,సెప్టెంబర్ 05 ,2026
పేజీలు : 8

## పేదల సొంతిటికల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 04 :** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం కొత్తపేట గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసిన కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద కుటుం బాలకు సొంతింటికలను సాకారంచేయ డమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అడ్లూరి స్పష్టంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### త్రికుటాలయంగా
## కోటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ!





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 04:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం గోదావరి తీరంలోని కోటిలిం గాల కోటేశ్వరస్వామి ఆలయం పుష్క రాల అభివృద్ధి పనుల్లో భాగంగా త్రికుటా లయంగా పునరుద్ధరించనున్నట్లు తెలు స్తుంది. రాబోయే గోదావరి పుష్కరాలకు గాను ముందస్తు అభివృద్ధి పనులు చేపట్టెందుకు దేవాదాయ శాఖ 10 కోట్ల నిధులను మంజూరి చేయగా ఇట్టి అభివృద్ధి పనులకోసం నేడు టెండర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా ప్రస్తతం తూర్పు ముఖంగా ఉన్న శ్రీ కోటేశ్వరస్వామి గర్భ గుడి మినహా సిద్దేశ్వరస్వామి,కాశి లింగేశ్వర స్వామి ఆలయ మండపాలను ఉత్తర, దక్షణ దిశగా నిర్మించి త్రికుటాలయంగా పునరుద్ధరించేం దుకు దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు నిర్ణయించి నట్లు తెలుస్తుంది.అదేవిదంగా ఇప్పటికే నిర్మించ తలపెట్టిన ఆలయ గాలిగోపురం పనులు పూర్తిచేసి దానిని ఆనుకొని ఆల యం చుట్టూ ప్రహారిగోడ వెలివేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. నేడు టెండరు ప్రక్రియ పూర్థైతే ఆలయ పునర్నిర్మాణం చేపట్టే పరిస్థితిలో భక్తుల కు కోటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడం కోసం ఆలయ మూల విరాట్టును స్వామి ఉత్సవ విగ్రహాల్లోకి ఆవాహనం చేసి ఉపాలయంలో ప్రతిష్టించి భక్తుల దర్శ నం కోసం చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఉండడంతో తాత్కాలిక ఉపాలయం నిర్మాణంకోసం ఆలయ కార్య నిర్వాహ కులు చర్యలు చేపట్టారు. నేడు జరుగు తున్న టెండరు ప్రక్రియ పూర్తయి తే ముహూర్థం దృష్టిలో పెట్టుకొని రెండు రోజుల వ్యవదిలోనే ఉపాలయంలో ఉత్స వమూర్థులను ప్రతిష్టించాల్సిన పరిస్థితి ఉందని తెలిసింది. ఆలయ పునర్నిర్మా ణంతో పాటు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నందున రాబోయే పుష్కరాల సమయం వరకు ఇట్టిపనులు పూర్తవు తాయో లేదోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నప్పటికి, పుష్కరాల నిధులతోనే ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టడం మంచిదని,ఇట్టి అవకాశం వదులుకుంటే తిరిగి నిధులు మంజూరి కావడం కష్టమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనాదేవాదాయశాఖత్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తిచేయడం తోపాటు యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహిస్తే పుష్కరాల సమయం వరకు ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుంది.నత్తనడకన పనులు జరిగితే ఏడాదిలోపు పూర్తికావడం కష్టమే. నేడు జరిగే టెండరు ప్రక్రియ సజావుగా పూర్తయితే పూర్తి సమాచారం తెలుస్తుందని సంబంధిత అధికారులు తెలిపారు.



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌ లిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలో రూ.11 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, రూ.56 లక్షలతో నిర్మించిన రంగపేట – ఆలూరు వయా బతుకమ్మ కుంట ఫార్మేషన్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభిం చారు. రోడ్డు సౌకర్యం వల్ల రైతులకు, గ్రామస్థులకు రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. అనంతరం గ్రామానికి చెందిన బోయిని పల్లవి మల్లేష్, బెక్కం అనిత శ్రీనివాస్‌ల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు హాజరై చీరను కానుకగా అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యమన్నారు. కొనాపూర్ గ్రామంలో దొంగరి గంగవ్వ శంకర్ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల శేఖర్, ఎంపీడీవో నీరజ, ఎంపీవో సలీం, ఉప సర్పంచ్ నరేష్, పిఏసిఎస్ చైర్మన్ గురు నాథ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సర్పంచులు సొల్లు సురేందర్, అరుణ శేఖర్, రాధా రాజు, డీఈ మిలింద్, ఏఈలు విశ్వేం దర్, తిరుమల, గ్రామ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 హామీలు...

- వెయ్యి రోజుల పాలనలో చేసిందేమిటి..?
- ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరు బాట
- ఏడు రోజుల నిరసన కార్యక్రమాలు
- మూసీ సుందరీకరణకు లక్షల కోట్లు
- రైతులు, మహిళల సంక్షేమం ఏదీ?
- ఫర్టిలైజర్ల కొరతను పరిష్కరించాలి
- బీడీ కార్మికుల పించన్లు కొనసాగించాలి
- రోడ్డుపైన వంటలు.. అక్కడే భోజనాలు





**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (04) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే -మిగతా 2లో


### సంక్షేమం, అభివృద్ధికి ప్రతీకగా
## 1000 రోజుల పాలన

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చురకలు విలేకరి, కొడిమ్యాల సెప్టెంబర్ 4:** కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణలో 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శుక్రవారం కొడిమ్యాల నుండి పూడూర్ వరకు 1000 బైకులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1000 రోజుల్లో కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, సన్నాలకు రూ.500 బోనస్, మహిళా సాధికారతకు రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో చొప్పదండి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, రామడుగు మండలానికి ఏటీసీ సెంటర్, గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల, కొడిమ్యాల మండలానికి పబ్లిక్ స్కూల్ మంజూరు చేశామని, అనేక రోడ్లు భవనాలు మంజూరు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో కొండగట్టు అభివృద్ధి, సాగునీటి కోసం ప్రత్యేక ప్రణాళికలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. నాయకులు జీవన్ రెడ్డి, ముత్యం శంకర్, అనుమాండ్ల అజయ్ రెడ్డి, గాజుల అజయ్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 04 :** కోరుట్ల పట్టణానికి చెందిన మామిడిపల్లి విజయ్ మేనకోడలు వివాహ వేడుకలు శుక్రవారం పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లింగారెడ్డితో పాటు వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిండ ప్రధానం కేసులో అరెస్టు రిమాండ్ అయిన నాయకులకు బెయిల్ మంజూరు

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసిన కేసులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు నాయకులను పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్కు పంపించారు.. సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌లో నలుగురికి వైద్య పరీక్షలు పూర్తి చేసి జడ్జి ముందు నలుగురిని ప్రవేశపెట్టగా కేసును పరిశీలించిన జడ్జి ఆ నలుగురికి బెయిల్ మంజూరు చేశారు.

## 38 ఏళ్ల విద్యాబోధనకు గుర్తింపుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుల పురస్కారం

**ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహరాచారి ఎంపిక**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజన్నసిరిసిల్ల జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుల పురస్కారానికి ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పెద్దబడి) ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహరాచారి ఎంపికయ్యారు. గత 38 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థులకు బోధనతో పాటు వారి విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేసిన మనోహరాచారి సేవలకు ఈ పురస్కారం దక్కడం పట్ల ఎల్లారెడ్డిపేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా, సామాజిక సేవగా భావిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభను వెలికితీయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. 38 ఏళ్ల సుదీర్ఘ విద్యా సేవకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పాఠశాలకు, ఎల్లారెడ్డిపేట మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఉత్తమ ప్రధానోపాధ్యాయుల పురస్కారానికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ నర్సింలు తదితరులు తిరుమల మనోహరాచారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనోహరాచారి మరిన్ని సంవత్సరాలు విద్యారంగంలో సేవలందిస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.





# కాంగ్రెస్ 420 హామీలు...

**మొదటి పేజీ తరువాయి....** డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి, ప్రజలకు ఉపయోగపడని కార్యక్రమాలకు ప్రాధా న్యత ఇస్తోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, బీడీ కార్మికులు, పేదల సమ స్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఏడు రోజుల నిరసన కార్యక్రమాలను చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు రోడ్డుపైనే వంటలు ఏర్పాటు చేసు కున్నారు. అక్కడే భోజనాలు చేస్తూ ప్రభు త్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..?**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కల్వ కుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కు 420 హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు. వెయ్యి రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమం కంటే ఇతర కార్యక్రమాలకే ప్రాధాన్యత..

మూసీ నది సుందరీకరణకు లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం, అందాల పోటీలకు రూ.300 కోట్లు కేటాయించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు విమర్శించారు. రైతులు, మహిళలు, కార్మికులు, పేదలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించకుండా భారీ మొత్తాలను ఇతర కార్యక్రమాలకు కేటాయించడం సరికాదని అన్నారు.

మూసీ సుందరీకరణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్..

మూసీ నది సుందరీకరణకు లక్షల కోట్ల రూపాయలు కేటాయించే నిర్ణయంపై నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజల అవసరాలు, రైతుల సమస్యలు, మహిళల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో భారీ మొత్తాలను ఇతర కార్యక్రమాలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**అందాల పోటీలకు రూ.300 కోట్లు ఎందుకు..?**

అందాల పోటీలకు రూ.300 కోట్లు కేటాయించడంపై కూడా నాయకులు విమర్శలు చేశారు. ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయించకుండా ఇటువంటి కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి..

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.

రైతులకు ఫర్టిలైజర్లు నేరుగా అందించాలి..

రైతులకు అవసరమైన ఫర్టిలైజర్లను నేరుగా అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎరువుల కొరత కారణంగా రైతులు వ్యవసాయ పనుల్లో ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు.

**బీడీ కార్మికుల పింఛన్లు కొనసాగించాలి..**

బీడీ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని నాయకులు అన్నారు. బీడీ కార్మికులకు పింఛన్లు అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**రూ.2 లక్షల రుణమాఫీని గుర్తు చేసిన నాయకులు..**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేపట్టిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

**కేసీఆర్ హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు..**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని నాయకులు తెలిపారు. రైతులు, బీడీ కార్మికులు, పేదలు, మహిళలు తదితర వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.

**మహిళల సంక్షేమంపై దృష్టి పెట్టాలి...**

మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు వారి ఆర్థిక సాధికారతకు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అన్నారు.

**కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలపై స్పందించాలి..**

కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. స్వలాభాల కోసం పనిచేయకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుకు రావాలని సూచించారు. రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం..**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులు, మహిళలు, బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ప్రజలే తగిన సమాధానం చెబుతారు..**

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని నాయకులు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు లోక బాపురెడ్డి,మండల నాయకులు , కార్యకర్తలు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ జన్మదిన వేడుకలు






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** శాసనమండలి బీఆర్ఎస్ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ 65వ జన్మదిన వేడుకలను శుక్రవారం జగిత్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల యూనియన్ ప్రెసిడెంట్ స్థాయి నుంచి మంత్రి వరకు ఎదిగి ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారని నాయకులు కొనియాడారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎల్.రమణ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, నాయకులు పులి మల్లేశం గౌడ్, పద్మశాలి సంఘ బాధ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 4 :** మల్యాల మండలం సర్వపూర్ గ్రామంలో సయవేణి లత-శ్రీశైలం దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దంపతులకు సత్యమన్న కానుక అందజేశారు. ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని నాయకులు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు సయవేణి లత--శ్రీశైలం దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, బండి రవిగౌడ్, బీవీ రమణ, కిషన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, బీర్‌పూర్ , సెప్టెంబర్ 4 :** నేరాల నియంత్రణకు, కమ్యూనిటీ భద్రతలో సీసీ కెమెరాల పాత్ర జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బీర్పూర్ గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,మైక్ సెట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే చిన్న చిన్న ఘటనలను ముందే గమనించి నివారించడానికి కెమెరాలు తోడ్పడతాయని అన్నారు. పంచాయతీ కార్యాలయం,ముఖ్య కూడళ్ల వద్ద కెమెరాలు ఉండటంవల్ల దుష్ప్రవర్తనకు భయపడతారని,శాంతి భద్రతలు మెరుగుపడతాయన్నారు. ప్రభుత్వమే కాకుండా గ్రామస్థులు కూడా తమ ఇళ్ల ముందు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఇది గ్రామానికి భద్రతా వలయాన్ని ఏర్పరుస్తుందని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరీష్,ఉప సర్పంచ్ జితేందర్, పిఏసిఎస్ చైర్మన్ నవీన్ రావు,ఆలయ చైర్మన్ శ్రీనివాస్, మండల నాయకులు మహిపాల్ రెడ్డి,నారపాక రమేష్, సర్పంచులు మారుతి,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** జగిత్యాల పట్టణంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పని చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేటలో వెలమ సంక్షేమ సంఘంలో రూ.3 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి, బోరు మోటారు పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం హనుమాన్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల సంఘాల భవనాలకు అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్లు సరిత రమేష్ రావు, దుమాల రాజ్ కుమార్, గిరిధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, సంఘం అధ్యక్షుడు భగవంతరావు, నాయకులు దామోదర్ రావు, బాలే శంకర్, రమణ రావు, రాజేశ్వర్ రావు, డీఈ మిలింద్, ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న

# టిప్పర్ పట్టివేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (04) :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రామలచ్చక్కపేట గ్రామ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్న టిప్పర్‌ను ఇబ్రహింపట్నం పోలీసులు పట్టుకున్నారు. రామలచ్చక్కపేట గ్రామ శివారులో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టి ఎస్ 02 యు బి 6659 నంబర్ గల టిప్పర్ ఇబ్రహింపట్నం మండలం అమ్మకపేట గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో టిప్పర్ డ్రైవర్‌గా నిజామాబాద్‌లోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన మన్సూర్ అలీ47 ఉన్నట్లు గుర్తించారు. రామలచ్చక్కపేట గ్రామానికి చెందిన టిప్పర్ యజమాని పాలెపు రాజగంగారం ఆదేశాల మేరకు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం తోడబ్బా గ్రామ జీపీఓ కారంగుల శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహింపట్నం ఎస్.ఐనవిన్ కుమార్ తెలిపారు.

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్

# బకాయిల విడుదల చేయాలి



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 4 :** తెలంగాణ లో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ తీర్మానం ధర్మపురి శాసన సభ్యులు మరియు సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని స్థానిక నవోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సంగోజు అంజయ్య, శ్రీచైతన్య డిగ్రీ కళాశాల పి లింగమూర్తి మరియు సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఈ.తిరుపతిలు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి తమ ఫీజు బకాయిల గురించి ముఖ్యమంత్రితో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. మంత్రి ఈ విషయంపై మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే సానుకూలంగా స్పందిస్తుందని, అందుకుగాను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తాను కూడా తీసుకువెళ్తానని ప్రభుత్వం డిగ్రీ కళాశాల పట్ల సానుభూతితో ఉన్నదని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా బెజ్జంకి హరికృష్ణ



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 4 :** రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బెజ్జంకి హరికృష్ణకు పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులలో భాషా,గణిత సామర్థ్యాలు పెంపొందించినందుకు గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.గత 15 సంవత్సరాలుగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుడిని మండల విద్యాధికారి రాఘవులు, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## కొండగట్టులో కొత్త మొబైల్ టవర్



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 4 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఇండస్ టవర్స్ సంస్థ ఏర్పాటు చేసిన నూతన మొబైల్ టవర్‌ను చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. టవర్ అందుబాటులోకి రావడంతో దేవస్థానానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు మెరుగైన మొబైల్ నెట్‌వర్క్,కమ్యూనికేషన్ సదుపాయాలు అందనున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ అంజనా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**-కోరుట్ల మండలం మోహన్‌రావుపేట శివారులో ఘటన**
**-వాహనం కోసం పోలీసుల గాలింపు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 04 :** జాతీయ రహదారి-63పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట గ్రామ శివారులో వాగు బ్రిడ్జి సమీపంలో గురువారం (సెప్టెంబర్ 3) రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మేడిపల్లి గ్రామానికి చెందిన దోమల లక్ష్మణ్ తన హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై మాచాపూర్ నుంచి మేడిపల్లి వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మణ్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన వారిని విచారించడంతో పాటు ఆధారాలను సేకరిస్తున్నారు. సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ వాహనాన్ని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే కోరుట్ల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలన అంతా మోసమే

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 04 :** వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన అంతా మోసమేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజక పరిధి ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో 'వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీఅధికారం లోకి వచ్చి1,000 రోజులు గడుస్తు న్నా, ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలోపూర్తి గావిఫలమైందని మండిపడ్డారు.తులం బంగారం, ఉచిత స్కూటీల పంపిణీ వంటి కీలక హామీలను పక్కనబెట్టి ప్రజలను మోసం చేశారని కొప్పుల ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో ఎంతో ఆదరణ పొందిన బీసీ బంధు,దళిత బంధు, కేసీఆర్ కిట్, పెన్షన్ల పెంపు వంటి పథకాలను నిలిపివేసి ప్రభుత్వం పేదల పొట్ట కొదుతుందని విమర్శిం చారు.కేవలం ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతు బంధు, ఉచిత విద్యుత్,సాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి పెరిగిందన్నారు.ప్రస్తుతం యూరియా కొరత,నీటిఎద్దడి సమస్యలు వచ్చాయ న్నారు.బిఆర్ఎస్ హయాంలో ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి 1.20 లక్షల వరకు వెచ్చించి అంతర్జాతీయ స్థాయి నాణ్య మైన విద్య అందించేలా గురు కుల వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వంలోసరైన పర్యవేక్షణ లేక పాఠశాలల్లో మౌలిక వసతులు క్షీణించాయని,అడ్మిషన్లు తగ్గిపోయి వేలాది బడులు మూతపడే పరిస్థితికి వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం దివ్యాంగు లకు పింఛన్ 4,016 వరకు పెంచగా, ప్రస్తుత ప్రభుత్వం దివ్యాంగులకు సంబంధించిన సంక్షేమ పథకాలను పక్కన పెట్టిందని విమర్శించారు.



గతంలో బొమ్మరెడ్డిపల్లి ఎక్స్ టెన్షన్ కెనాల్ కోసం 19 కోట్లు మంజూరు చేసి పత్తిపాక, కొత్తపల్లి, బొమ్మరెడ్డిపల్లికి నీటి సౌకర్యం కల్పించే పనులు చేపట్టామని,ఈ ప్రభుత్వం ఆ పనులను పక్కన పడేసిందని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈపనులనుపక్కన పడేసి స్థానిక ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం కావాలని కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ తన హామీలను నెరవేర్చే వరకు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# పల్లెల్లో మద్యం సీసాలు మాత్రం దొరుకుతున్నాయి

**- రైతులకు ఎరువులు దొరకడం లేదు**
**- రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**
**-టీఆర్ఎస్ నిరసనలో ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (04) :** రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అత్యవసరంగా అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులోకి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి అన్నారు.ఒకవైపు ఎరువుల కోసం రైతులు రోజుల తరబడి తిరుగుతూ అవస్థలు పడుతుంటే మరోవైపు పల్లెల్లో మద్యం సీసాలు మాత్రం సులభంగా లభిస్తున్నాయని ఆయన విమర్శించారు.రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిరసన మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన విషయమన్నారు. పంటల సాగు కీలక దశలో ఎరువుల కొరత ఏర్పడితే పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఎరువుల కోసం దుకాణాలు, కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా గ్రామీణ ప్రాంతాల్లో సరిపడా నిల్వలు ఏర్పాటు చేసి, అవసరానికి అనుగుణంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎరువుల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, కృత్రిమ కొరతకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ ,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామా పూర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి ,కోమటికోండపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపేట్, ఇబ్రహింపట్నం ,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామల లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలయాలలో ,ప్రదాన కుడలలో శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో శ్రీకృష్ణుడి బాల్య లీలలు, గోపికలతో రాసక్రీడలు, వెన్న



దొంగతనం తదితర ఘట్టాలను ప్రదర్శించారు.చిన్నారులు కృష్ణుడు, రాధ వేషధారణలో సందడి చేశారు.ఉట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు, ప్రసాదం పంపిణీ చేశారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వ్యవసాయ కుటుంబంలో విరిసిన విద్యాకుసుమం గజ్జెల హరీష్

**-వైద్య విద్యా మొదటి విడతలోనే చలిమెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్‌లో ఎంబీబీఎస్ సీటు పొందిన హరీష్**

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాస్ – భారతి దంపతులకు ముగ్గురు కుమారులు. వారి పెద్ద కుమారుడైన హరీష్ నేడు వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో మొదటి విడతలోనే ఎంబీబీఎస్ లో సీటు పొందాడు. శ్రీనివాస్ – భారతి దంపతులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. తాము నిరక్షరాస్యులు అయినప్పటికీ తమ కుమారులను ఉన్నతంగా చదివించాలని ఆశతో ఎంతో శ్రమించి ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసి చదివించారు. హరీష్ ప్రాథమిక విద్య మొదటి రెండవ తరగతి గర్జనపల్లి ప్రాథమిక పాఠశాలలో, మూడు, నాల్గోవ తరగతి ఎంపీపీఎస్ గర్జనపల్లి తండా పాఠశాలలో, ఐదవ తరగతి,ఆరవ తరగతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హుస్నాబాద్ లో, ఏడు నుంచి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బోయిన్ పల్లిలో చదివి పదవ తరగతిలో 10 జీపీఏ సాధించాడు. తదనంతరం ఇంటర్మీడియట్ జూబు అల్గునూర్ కరీంనగర్ లో విద్యనభ్యసించి 826 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఎలాగైనా డాక్టర్ కావాలనే సంకల్పంతో ఇటు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటూ అమ్మనాన్నతో పాటు ఇంటి వద్ద ఉన్నప్పుడు వ్యవసాయపనుల్లో తోడుఉండే వాడు. అమ్మానాన్నలు పడిన కష్టాన్ని వృథా చేయొద్దని వారి యొక్క కలల్ని నిజం చేయాలని హరీష్ కష్టపడి చదివి చీజులు లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్ లోని చలిమెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ సీటు పొందాడు. హరీష్ మాట్లాడుతూ అమ్మానాన్నల కష్టానికి నా విజయం అంకితం అని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తి తో చదువుకొని ఇవాళ్ళ నేను ఎంబీబీఎస్ సాధించాను అని అన్నాడు. వారి స్ఫూర్తితో మారుమూల గ్రామాల ప్రజలకు, పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తాను అని అన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రావణ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ పూజారి బిట్కూరి గోపాలచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ గోదా గోష్టి మహిళా భక్తుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు నామకరణం చేసే కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అనంతరం చిన్ని కృష్ణుని వేషధారణలో చిన్నారి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీకృష్ణుని పంచామృతాలతో పూజారులు అభిషేకం చేసి పట్టు వస్త్రాలను అలంకరించి ప్రత్యేక పూజలను చేశారు, అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు మహిళా భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కృష్ణాష్టమి వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాధాకృష్ణుల వేషధారణలతో చిన్నారి విద్యార్థులు, ఉపాధ్యాయులు సందడి చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తిగీతాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీకృష్ణుడి జీవితం,బోధనలు,ధర్మం, సత్యం, నైతిక విలువల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం జాలపెల్లి సత్తయ్య – మైసవ్వ దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కాగా జాలపెల్లి మైసమ్మ గత సంవత్సరం క్రితం మృతిచెందగా పెద్ద కుమారుడు మానసిక వికలాంగుడిగా మతిస్థిమితం సరిగా లేకుండా ఉండడంతో సత్తయ్య కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండేవాడు గత కొన్ని రోజుల క్రితం కుటుంబ పెద్దదిక్కు అయినా జాలపెల్లి సత్తయ్య మరణించగా ఇద్దరు కుమారులు అనాథలుగా మిగిలారు వారి కుటుంబ పరిస్థితిని చూసి గూడెం గ్రామ వాస్తవ్యులు శ్రీ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు జాలపెల్లి సత్తయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్న వెంకటేశ్వరరావు చిట్నేని అంజన్ రావు చిట్నేని శ్రీనివాసరావు లు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం దుమాల గ్రామానికి విచ్చేసి సత్తయ్య కొడుకులు శంకర్ దేవరాజు లకు గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉల్లి దేవరాజు గ్రామస్తులు మానుక కుమార్ యాదవ్ ,ఇప్ప రవిందర్ రెడ్డి, సిరిపురం రాజిరెడ్డి,మొగుళ్ళ గోపాల్,అందె సతీష్, చకినాల కృష్ణ,సోమారపు సుధాకర్, కర్రొల్ల ఆంజనేయులు, పాండవుల ప్రవీణ్, అంకం వెంకటేష్, జాలపెల్లి దేవయ్య, కదిరె రమేష్ సార్, కదిరె శ్రీనివాస్ సార్,కొత్తింటి ఎల్లారెడ్డి, అందె రాములు,తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రత పూజలో పాల్గొన్న మల్లారెడ్డి, రవీందర్ యాదవ్



**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 04 :** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని వరంగల్ ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్, ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ గోల్కొండ సదానందం – ఉమాదేవి దంపతుల హనుమకొండ నివాసంలో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం నిర్వహించారు. గోల్కొండ సదానందం దంపతుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, నార్లపూర్ సర్పంచ్ పెద్దబోయిన రవీందర్ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్నెం మల్లారెడ్డి,రవీందర్ యాదవ్ మాట్లాడుతూ...పవిత్రమైన శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రత పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఆ వరలక్ష్మీ దేవి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,సుఖశాంతులతో విలసిల్లాలని ఆకాంక్షించారు .అనంతరం వేడుకను విజయవంతంగా నిర్వహించిన గోల్కొండ సదానందం – ఉమాదేవి దంపతులకు శాలువాతో సత్కరించి,వారిని ఆశీర్వదించారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-విద్యార్థులకు ధర్మమార్గాన్ని బోధించిన శ్రీకృష్ణుని జీవితం**

**-సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య యాదవ్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 04 :** హన్మకొండ సుభేదారిలోని కాకతీయ హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల కరెస్పాండెంట్, సోషల్ జస్టిస్ ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దామెరుప్పుల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఏశబోయిన సాంబయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లోకకళ్యాణం కోసం, అధర్మాన్ని రూపమాపేందుకు శ్రీకృష్ణుడు శ్రావణ అష్టమి నాడు జన్మించారని తెలిపారు. దేవకి, వసుదేవుల ఎనిమిదవ సంతానంతో కంసునికి మరణం తప్పదని ఆశరీరవాణి చెప్పిన హెచ్చరికలను గుర్తుచేస్తూ... పసిపిల్లలను చంపేందుకు కంసుడు పూతన అనే విషకన్యను పంపినా, చివరికి ఆ శ్రీకృష్ణుడి చేతిలోనే పూతనతో పాటు కంసుడు కూడా అంతమయ్యాడని పేర్కొన్నారు. శ్రీకృష్ణ భగవానుడు ఎల్లప్పుడూ ధర్మం, న్యాయం, పాండవుల హక్కుల కోసమే నిలబడ్డారని సాంబయ్య యాదవ్ వివరించారు. కురు-పాండవుల మధ్య శాంతి, ఐక్యత నెలకొల్పేందుకు కృష్ణుడు చివరివరకు ప్రయత్నించారని,కానీ దుర్యోధనుడి అహంకారం వల్లే మహాభారత యుద్ధం అనివార్యమైందని తెలిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుని జీవితం నుండి ధర్మం, న్యాయం, సహనం అనే గుణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు జున్ను సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల పెద్ద రవి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉనికి కోసమే బీఆర్ఎస్ ధర్నాలు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 04 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేదంటూ బీఆర్ఎస్ పార్టీ చేస్తోన్న ధర్నాలు కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పదేళ్ల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయలేని బీఆర్ఎస్ నాయకులు నేడు కాంగ్రెస్‌పై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం 95 శాతం మంది రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి చూపించిందని, త్వరలోనే గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుంటే బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందని మండిపడ్డారు. సొంత కుటుంబ కలహాలు, ప్రజా విశ్వాసం కోల్పోయిన నైరాశ్యంలోనే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ లో రానన్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**-బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసు నమోదు**

**-ఎస్సై రమేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసిన పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు. అనుమతి లేకుండా నిరసన కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎన్. రమేష్ మాట్లాడుతూ.. పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నెలరోజుల పాటు పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అదేవిధంగా పోలీసుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వినియోగించరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పోలీసుల సూచనలు, నిబంధనలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై ఎన్. రమేష్ కోరారు. ఎల్లారెడ్డిపేటలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమస్యలను విద్యుత్ అధికారులు వెంటనే పరిష్కరించాలి



**మంథని, సెప్టెంబర్ 4 (చురకలు ప్రతినిధి):** శాఖ పరమైన సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించి ప్రజలకు సహకరించాలని, సమస్యలు పరిష్కరించుకుంటే విద్యుత్ ఆవేశం ముట్టడిస్తామని మంథని మున్సిపల్ కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధి బోయిని పేటలో విద్యుత్ సమస్యలను అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్ ఆరోపించారు.రాత్రి వేళలో బయటికి రావడానికి ప్రజలంతా భయపడుతున్నారని, వెంటనే విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నచోట ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆరో వార్డు పరిధిలో అన్ని వార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యుత్ స్తంభాలు, తీగలు, వీధి దీపాలు, మీటర్ కనెక్షన్లు సంబంధించిన సమస్యలు గుర్తించి సమగ్రంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మానవత్వమే ఇస్లాం అభిమతం

**-ఇస్లాం ధర్మ వ్యాప్తి కోసం అహర్నిశలు కృషి చేయాలి ముస్లిం ఉలేమాలకు ముఫ్తి**

**-అబూబకర్ జాబిర్ పిలుపు**



**చురకలు విలేఖరి,కరీంనగర్ సెప్టెంబర్ 4 :** మానవత్వమే ఇస్లాం అభిమతం అని మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లేనని ఇస్లాం ధర్మ వ్యాప్తి కోసం ముస్లిం ధార్మిక పండితులు ఉలేమాలు కలిసికట్టుగా ఒక తాటిపైకి వచ్చి అహర్నిశలు కృషి చేయాలని, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు, తబ్లీగ్ జమాత్ ప్రతినిధి ముఫ్తి అబూబకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ కు చెందిన ముఫ్తి నవీద్ సైఫ్ అడ్వకేట్ ఆతిథ్య మేరకు శుక్రవారం నగరంలో ముఫ్తి అబూబకర్ జాబేర్ పర్యటించారు. హుస్సేనీ పురలోని ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ కు చెందిన మదర్సా ఇస్లాహుల్ బనాత్ లో నగరంలోని తబలిగ్ జమాత్ కు చెందిన ఉలేమాలు ఇస్లామీయ ధార్మిక పండితులను ఆత్మీయంగా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉలేమాలను ఉద్దేశించి మౌలానా అబూబకర్ జాబర్ చిన్నపాటి సందేశం ఇచ్చిరు. ఇస్లాం ధర్మవ్యాప్తి కోసం చేయాల్సినటువంటి అంశాలు సమాజంలో ముస్లింల మధ్య అసమానతలు తొలగిపోయి, వర్గ విభేదాలను పక్కనపెట్టి, అందరూ కలిసి ఒకే తాటి మీదికి వచ్చి అందరూ కలిసికట్టుగా ఇస్లాం ధర్మ ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. చివరకు దువా చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఇస్లాం మీద కొన్ని వ్యతిరేకశక్తులు సోషల్మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని , ఇటువంటి



ఘటనలు సమాజంలో ఇస్లాంపై ప్రభావితం కాకుండా ముస్లింలను జాగృతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ముఫ్తి ఖియస్ మొహియుద్దీన్, ముఫ్తి ఏతేమాద్ ఉల్ హఖ్ ఖాస్మి, ముఫ్తి యునూస్ ఖాస్మి, మౌలానా కాజిమ్, ముఫ్తి సాదిక్ హుస్సేన్, హాఫిజ్ వసిముద్దీన్, హాఫిజ్ జియాఉల్లాహ్ ఖాన్, హాఫిజ్ రిజ్వాన్, హాఫిజ్ మౌజమ్ హుస్సేన్, హాఫిజ్ ఫరీదోద్దీన్ అంజత్, హాఫిజ్ అహ్మద్ నియాజి, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, హుఫ్ఫాజ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**-సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు మండలానికి గతంలో రద్దు కాబడి మంజూరైన 76 ఇండ్లను త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు సిమెంట్ లో కూడా 100 రూపాయల వరకు రాయితీ లభిస్తుందని దానిని కూడా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి దారులకు పిలుపునిచ్చారుఅంతేకాకుండా గతంలో బేస్మెంట్ స్థాయి.లెంటల్ లెవెల్ స్లాబ్ వరకు.మధ్యలో ఆగిన ఇండ్ల యజమానులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు వారికి కూడా చేసుకున్న పనిని తీసివేసి మిగతా డబ్బులు ఇందిరమ్మ ఇండ్లలోని లెవెల్ మాదిరిగా ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రస్తుతం ఉన్నటువంటి మంచి రోజులలో ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసుకోవాలని కోరారు రెండవ విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కూడా ఇదే నెలలో చివరి వారం వరకు పూర్తి అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి ఉషశ్రీ నాయకులు సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు జెల్ల రవి.జెల్ల గణేష్.షేక్ సమ్మద్ సాయికృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎక్సైజ్ శాఖలో భారీ బదిలీలు

**-పలువురు సీఐలు, ఎస్సైల స్థానచలనం**

**-కొత్త అధికారులకు పోస్టింగ్‌లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎక్సైజ్ శాఖకు చెందిన పలువురు సీఐలు,ఎస్సైలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులతో పాటు ఇతర జిల్లాల నుంచి పలువురు అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ చేశారు. ఈ బదిలీలతో ఎక్సైజ్ శాఖలో అధికారుల స్థానచలనం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం. శ్రీనివాస్‌ను హన్మకొండకు బదిలీ చేశారు.వేములవాడ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌ను కొత్తగూడెంకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే సిరిసిల్ల ఎస్సై ప్రణీత్‌ను ఖమ్మం-1కు, డీటీఎఫ్ ఎస్సై శైలజను భూపాలపల్లికి, వేములవాడ ఎస్సై కె. శ్రీనివాస్‌ను హసన్‌పర్తికి బదిలీ చేశారు. మరో ఎస్సై రవిని నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బదిలీ చేశారు.

**జిల్లాకు కొత్త అధికారుల రాక**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖాళీ అయిన స్థానాల్లోకి ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేశారు. వరంగల్ అర్బన్ సీఐ ప్రభాకర్‌రెడ్డిని వేములవాడకు బదిలీ చేశారు. బెల్లంపల్లి సీఐ శారదను సిరిసిల్లకు నియమించారు.అదేవిధంగా ఆదిలాబాద్ ఎస్సై విజయేందర్ను సిరిసిల్లకు, హన్మకొండ నుంచి ఎస్సై జి. రమ్యను వేములవాడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఎక్సైజ్ శాఖలో పరిపాలనా అవసరాలు, శాఖాపరమైన విధుల నిర్వహణలో భాగంగా ఈ బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న అధికారులు తమ తమ పరిధిలో మద్యం అక్రమ రవాణా, అక్రమ విక్రయాలు, కల్తీ మద్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంది. బదిలీలతో జిల్లాలోని ఎక్సైజ్ శాఖలో కొత్త అధికారుల ఆధ్వర్యంలో విధులలో చేరనున్నారు.

# కొత్తగట్టులో మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 4 :** మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం శంకరపట్నం మండలం కొత్తగట్టులో బిఆర్ఎస్ నేతను పరామర్శించారు. గ్రామానికి చెందిన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ ఉమ్మెంతల సుగుణాకర్ రెడ్డి కాలుకు ఇటీవల ప్రమాదవశాత్తు గాయం కాగా.. ఎమ్మెల్యే ఆయనను ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



**హైవే నిర్మాణంతో.. గ్రామస్తుల ఇబ్బందులు**

కొత్తగట్టు మీదుగా కరీంనగర్ వరంగల్ హైవే నిర్మాణం జరిగిన విషయం తెలిసిందే. అయితే హైవే నిర్మాణంతో తాము పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకు వెళ్లారు. రోడ్డుకు ఇటువైపు నుండి అటువైపుకు వెళ్లలేని పరిస్థితి ఉందని వారు తెలిపారు. హైవే నిర్మాణం కారణంగా తమ భూముల ధరలు పడిపోయాయని, అలాగే చిన్న హోటల్లు వ్యాపారులు బతకలేని పరిస్థితి ఉందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఇక్కడే టోల్ టాక్స్ గేట్ కూడా నిర్మించారని, తమ గ్రామ అభివృద్ధికి హైవే ఏమాత్రం ప్రయోజనంగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం ఏ ప్రాతిపదికన చేశారు అర్థం కావడంలేదని, వారు ఇచ్చిన పాయింట్లు వద్ద మాత్రమే రోడ్డు ఎక్కే అవకాశం ఉందని, మిగతా చోట్ల రోడ్డును ఎవరు ఎక్కకుండా ఎత్తుగా నిర్మించారని వారు వివరించారు. హైదరాబాద్ వరంగల్ హైవేలో, రాజీవ్ రహదారిలో వాహనదారులు ఎక్కడైనా ఆగే సౌకర్యం ఉండేదని, తద్వారా భూముల విలువతో పాటు వ్యాపారాలు కూడా నడిచేవని కానీ ప్రస్తుతం ఈ రోడ్డుపై ఆ పరిస్థితి లేకపోవడం దారుణమని, హైవే పొడుగునా వేలాది మంది చిరు వ్యాపారులు నష్టపోయే అవకాశం ఏర్పడిందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యను విన్న ఆయన గ్రామస్తులు చెప్పింది 100% నిజమని, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడతానని, మాజీ ప్రణాళికా సంఘం అధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తోను ఈ సమస్యపై చర్చిస్తానని, గ్రామస్తులకు ఈ విషయంలో అండగా ఉంటానని, వారు చేసే ఏ పోరాటానికైనా తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గంట మహిపాల్, మాజీ జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి, మొకిరాల పురుషోత్తమరావు, పూదరి నరేష్, గుర్రం వెంకటేష్, మునిగంటి శ్రీనివాస్, రాజు గౌడ్, కుమారస్వామి, సాగర్, గంట రాజు, మోహన్ తదితరులు ఉన్నారు.

### తెలంగాణ వెయ్యి రోజుల పాలన..

# అభివృద్ధి, సంక్షేమమే మా ఎజెండా..

**-సిరిసిల్లలో కాంగ్రెస్ భారీ ర్యాలీ**

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**









**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 :** ప్రజల ఆకాంక్షలను పాలనకు కేంద్రబిందువుగా చేసుకుని అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, పేదల సంక్షేమం, విద్య, వైద్యం, సామాజిక న్యాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు పంట రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్న వడ్లకు బోనస్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు రుణాలు, ఆర్థిక అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నా మన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు ప్రభుత్వ వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన చర్యల ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఐటీ, మెట్రో, రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. వెయ్యి రోజుల ప్రజా పాలన ఒక మైలురాయి మాత్రమేనని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమంతో తెలంగాణను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 4 :** ధర్మపురి పట్టణంలోని గుండయ్యపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం వేద పండితులు జగదాంబెశ్వర మఠం నిర్వాహకులు ఓన్నోజుల నరేష్ శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అమ్మవారికి పూజలు నిర్వహించి,అభిషేకం చేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం భక్తుల ఆకాంక్ష మేరకు జరగడం సంతోషకరమని, ఆలయం త్వరగా పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో గుండయ్యపల్లె గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంజీరికాని సువర్ణ,కోఆప్షన్ సభ్యురాలు అశెట్టి మమత,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా నాయకురాలికి డాక్టర్ అనూప్‌రావు దంపతుల పరామర్శ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్, 04 :** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ జగిత్యాల జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఛేట్టిపల్లి మమతను డాక్టర్ అనూప్ రావు దంపతులు శుక్రవారం పరామర్శించారు. కోరుట్ల పట్టణ బీజేపీ కార్యదర్శి ఛేట్టిపల్లి ఓం ప్రకాష్ సతీమణి అయిన మమత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ స్వీతీ అనూప్ రావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మమతకు అందుతున్న చికిత్స ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మమతకు పలు ఆరోగ్య జాగ్రత్తలు సూచనలు చేసిన డాక్టర్ స్వీతీ అనూప్ రావు, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్‌ను సన్మానించిన ఉపసర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,సెప్టెంబర్ 4 :** కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎస్.ఎస్. అన్వర్ మరోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ గ్రామఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్ అన్వర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రఫిక్ సోహెల్ మాట్లాడుతూ.. అన్వర్ భాయ్ మరోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులందరినీ కలుపుకొని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్, మల్యాల మహేష్ గౌడ్,పంజా సాయిరాం గౌడ్, మైనారిటీ నాయకులు యూసఫ్ లల్లు, నజీబ్, ముజాహిద్, ఇక్బాల్, సద్దాం, నిజాం, అఫ్రోజ్, షోయబ్, ఇర్ఫాన్, మౌలానా అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ వినూత్న నిరసన

**-హామీలు నెరవేర్చలేదంటూ రోడ్డుపై బైఠాయింపు**
**-సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పిండం ప్రదానం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు**






**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తవుతున్నా వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజల తరఫున తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిరసనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పిండం ప్రదానం చేసి



తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు స్థానికంగా నిరసన వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీసు విధులకు ఆటంకపర్చిన బీఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్

**-నలుగురిని రిమాండ్‌కు తరలింపు**
**-అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించొద్దు**
**-ఎస్ఐ రమేష్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఆరోపణలపై నలుగురు బీఆర్ఎస్ కార్యకర్తలను ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పిండప్రదానం చేయడంతో పాటు ఇరువర్గాల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించి ప్రజాశాంతికి భంగం కలిగించారని పోలీసులు తెలిపారు. ధర్నా సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి కూడా ఆటంకం కలిగించడంతో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కేసులో భాగంగా బొప్పాపూర్‌కు చెందిన ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేటకు చెందిన పందిర్ల పరుశురాములు, బొప్పాపూర్‌కు చెందిన ఎల్లారెడ్డిపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వరస కృష్ణహరి, దుమాల సర్పంచ్ సోమారపు శరవింద్‌లను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**అనుమతి లేకుండా నిరసనలు చేపట్టొద్దు**

జిల్లాలో ప్రస్తుతం పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఎన్. రమేష్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రహదారులను దిగ్బంధించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## కృష్ణ నామస్మరణలతో
# మార్మోగిన పద్మావతి కాలనీ



**-ఉట్టి కొట్టే సంబరాల్లో వెల్లివిరిసిన ఉత్సాహం**

**రామగుండం,సెప్టెంబర్ 4 (చురకలు ప్రతినిధి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ పద్మావతి కాలనీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కాలనీవాసులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ వేడుకలకు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ రావు ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి సందడి, కృష్ణభక్తి గీతాలు, కాలనీవాసుల ఉత్సాహంతో పద్మావతి కాలనీ కృష్ణ నామస్మరణలతో మార్మోగింది. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యువకులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టడంతో చప్పట్లు, కేరింతల మధ్య సంబరాలు అంబరాన్నంటాయి. భక్తి, ఆనందం, ఉత్సాహం కలగలిసి వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాస సత్యనారాయణ, ట్రెజరర్ పెరటి రవీందర్ రెడ్డి, అలిశెట్టి రమేష్, బండ శ్రీనివాస్ అంబటి సతీష్ సీనియర్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహంలో కలుసుకున్న
# మంత్రి దుద్దిళ్ల, ఎమ్మెల్యే కౌశిక్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 4 :** హుజురాబాద్ లో ఆసక్తికర సన్నివేశం శుక్రవారం చోటుచేసుకుంది. రాష్ట్ర ఐటీ మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక పట్టణంలోని మధువని గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకోవడం ఆసక్తిని కలిగించింది. పట్టణానికి చెందిన నార్ల సత్తయ్య శ్రీమతి దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న జయప్రకాష్ వివాహం జరిగింది. దీనికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ వివాహ మహోత్సవానికి హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.